నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

సుద్దపల్లి గురుకులంలో వార్షికోత్సవ సంబరాలు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సుద్దపల్లి పి.యం.శ్రీ పాఠశాల ఎన్నికైనందుకు గాను శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ పి యోహాన్ పాల్గొన్నారు. పాఠశాల టి ప్రిన్సిపల్ పి.యం.శ్రీ గురించి వివరించారు. ఇప్పటికే విద్యార్థినులకు విహార యాత్రలు, ఫిల్డ్‌ట్రిప్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వార్షికోత్సవంలో పాటలు పాడతూ, డ్యాన్స్ చక్కటి అలంకరణతో చేశారు. కరాటే చేస్తూ ఆహుతులను విశేషంగా ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శ్రీనివాస్ గౌడ్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 సాధించిన అభ్యర్థికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన టిజీపిఎస్‌సి గ్రూప్ 1 ఫలితాల్లో కామారెడ్డి జిల్లా లచ్చపేట వాసి 67వ ర్యాంక్ సాధించడంతో బుస ఉదయ్ కిరణ్‌ను కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం మాచారెడ్డి మండలంలో గజ్యానాయక్ తండా రైతు వేదికలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి తహసీల్దార్, ఎంపీడీవో, బిజెపి మండలాధ్యక్షులు సురేష్, నర్సింలు, బాలచంద్రం, హారిక, స్వామిగౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉదయ్‌కిరణ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే


ధాన్యం కొనుగోలులో రికార్డులు తనిఖీ చేస్తున కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

హమాలీల, లారీల
కొరత రాకుండా చూడండి

- ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలి
- రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-రెంజల్

వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలు పక్కాగా నమోదు చేయాలని.. కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ హనుమంతు నిర్వాహకులకు ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. శుక్రవారం మండలంలోని దూపల్లి, దండిగుట్ట, రెంజల్ గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరిస్తున్నారు, ఎన్ని లోడ్‌లు రైస్ మిల్లులకు తరలిస్తున్నారని వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దూపల్లి, దండిగుట్ట కొనుగోలు కేంద్రాలలోనీ రిజిస్టర్లో వివరాలు సరిగ్గా రాయనందున అసంతృప్తి వ్యక్తం చేశారు. విధిగా రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ట్రక్ షిట్లువచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, క్యాలీపర్లు, మైచర్ మిషన్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ త్వర త్వరగా జరగాలని, హమాలీలా కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈసారి జిల్లాలో 700 పై చిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే వంద కేంద్రాలలో దాన్యం కొనుగోలు సేకరణ చురుకుగా కొనసాగుతుందన్నారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలను 50 శాతం పైగా మహిళా సంఘాలకు అప్పగించినట్టు తెలిపారు. అధికారులు మహిళలకు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆయన వెంట డి ఆర్ డి ఓ సాయా గౌడ్, డీఎస్ఓ అరవింద్‌రెడ్డి, డిసిఓ శ్రీనివాస్, డిపిఎం సాయిలు, తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఏపీఎం చిన్నయ్య, సింగిల్ విండో చైర్మన్ భూమారెడ్డి, మొయినద్దీన్, సీఈఓలు జీవన్‌రెడ్డి, ఇంద్రసేన, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

నియామకాల్లో అక్రమాలు

- కామారెడ్డి మెడికల్ కళాశాలలో తాత్కాలిక
- ఉద్యోగ నియమకాలపై సర్వత్రా విమర్శలు
- బంధుప్రీతి, పరిచయస్తులకు పెద్దపీట వేసినట్టు ఆరోపణలు
- అక్రమాలకు బాధ్యులెవరు.?.. చర్యలు ఉండేనా..?

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మెడికల్ కళాశాలలో తాత్కాలిక ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి ఏదో ఒక సందర్భంలో సమస్యలు వస్తూనే ఉన్నాయి. నోటిఫికేషన్ పడి తాత్కాలిక ఉద్యోగ నియామకాలు జరగగానే అందులో డబ్బులు తీసుకొని అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులతో పాటు వివిధ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరు నా ప్రమేయం లేదు, నా ప్రమేయం లేదు అంటూనే అంతా చైర్మన్‌కి తెలుసు అంటూ చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ పైనే ఈ అపవాదు వేస్తున్నట్లు సమాచారం.

ఈ మధ్య కామారెడ్డి మెడికల్ కళాశాలలో తాత్కాలిక ఉద్యోగ నియామకాలు జరిగినప్పటి నుండి ఈ నియామకాల్లో అవినీతి జరిగిందని, అర్హత లేని వారి దగ్గర డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తుండడంతో సంబంధిత ఉపాధి కల్పనాధికారి మల్లయ్యను వివరణ కోరగా, మొత్తం దరఖాస్తులను పరిశీలించి స్క్రూట్నీ చేసింది వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బందేనని తాను కేవలం రోస్టర్ పాయింట్ ఎంపికలో మాత్రమే సహాయం చేశానన్నారు.

మొత్తం 45 పోస్టులు భర్తీ

మెడికల్ కాలేజీలో 45 పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయగా.. సుమారు 750 మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. కాగా ఇటీవల నియామకాలు పూర్తికాగా.. ఎక్కువ శాతం అనర్హులకే నియమించినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ థియేటర్‌లో పని చేసే సిబ్బందికి ఎలాంటి అనుభవం లేకున్నా.. నియమించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అదే విధంగా సిటీ స్కాన్ , వివిధ విభాగాల్లో నియామకాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



ఉద్యోగాల ఎంపికలో బంధు ప్రీతి

ఈ కళాశాలలో ఓ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ఉన్నతాధికారి తనకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులకు ఇందులో ఉద్యోగాలు కల్పించినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపించడం చూస్తే బంధుప్రీతి చూపించినట్లు తెలుస్తుంది. ఉద్యోగానికి సంబంధించి స్పెషలెజేషన్ కోర్సు చేసిన వారిని పక్కనపెట్టి మామూలు విద్యను అభ్యసించిన తన వారికి ఈ ఉద్యోగాన్ని ఇప్పించుకున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తు న్నారు. ఈ విషయంతో కళాశాల సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు తేటతెల్లమవుతుంది. ఇప్పటివరకు విద్యార్థి సంఘాల నాయకులు నీతి నిజాయితీతో ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని కోరుతున్నప్పటికీ అధికారులు మాత్రం తమ ఒంటెద్దు పోకడ పోవడంతో శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులంతా కలిసి కామారెడ్డి వైద్య కళాశాల ముందు ధర్నా చేశారు. ఈ విషయాలపై కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయబద్ధంగా ఉద్యోగులను ఎంపిక చేయాలని కోరారు.

ప్రిన్సిపల్ తప్పిదంతో గతంలో నోటిఫికేషన్ మార్పు ?

గతంలో ఉద్యోగ నియామకాల కోసం వేసిన నోటిఫికేషన్లు సరి అయిన నిబంధనను పాటించకపో వడంతో ఆ నోటిఫికేషన్ తిరస్కరణకు గురైంది. రెండవసారి మ్యాన్ పవర్ ఏజెన్సీ ద్వారా ఈ నియామకాల కోసం మరోసారి నోటిఫికేషన్ విడుదల చేశారు. రెండవసారి కూడా ఉద్యోగాల ఎంపికలు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది తప్పిదం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఇట్టి విషయాలపై బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

మెడికల్ కళాశాలలో అక్రమ నియామకాలను రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ, బీవీఎం, జివిఎస్, బిడిఎస్ఎఫ్ డిమాండ్.. మెడికల్ కళాశాల ముట్టడి

కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల భర్తీ చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల లో అవకతవకలు జరిగాయని అక్రమ నియామకాలు చేశారని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, బీవీఎం, జివిఎస్, బిడిఎస్ఎఫ్ కామారెడ్డి మెడికల్ కళాశాలను విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కళాశాల ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేసిన ఉద్యోగ నియామకాల్లో పూర్తిగా అక్రమ నియామకాలు చేశారని అన్నారు. ఇదే విషయమై గతంలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు కలెక్టర్‌ను, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కలిసి పిర్యాదు చేసినట్టు గుర్తుచేశారు. దీంతో ఎస్సీ, ఎస్టి కమిషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం కొత్త నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు మళ్లీ స్వీకరించాల్సి ఉండగా పాత నోటిఫికేషన్ నుంచి స్వీకరించిన దరఖాస్తుల ద్వారానే స్వీకరించారు. దీంతో అర్హులైన వారికి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనీ, ఈ నియమకలలో సైతం నిబంధనలు బేకాతర్ చేశారు. నియామక పత్రాలు అందించి మెరిట్ లిస్టు వేయడం పై జిల్లా ఉన్నత అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ నిరుద్యోగులకు సమాధానం ఇవ్వాలన్నారు. అక్రమ నియామకాలపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, కళాశాల ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసి ఏజెన్సీ రద్దు చేసే వరకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవీయం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ చౌహన్, బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్, నిమ్మ సురేష్ ,మణికంఠ ,అర్బస్ ఖాన్, ప్రభాకర్, మణికంఠ, రాహుల్, శివ, శ్రావణ్, అజయ్ తదితర విద్యా సంఘ నాయకులు పాల్గొన్నారు.


మెడికల్ కాలేజీ ఎదుట ధర్నా చేపట్టిన విద్యార్థి సంఘాలు

కొండెక్కిన కోడిమాంసం

- కిలో రూ.280
- వినియోగం పెరగడంతో.. పెరిగిన ధర

నవతెలంగాణ-సదాశివనగర్



గత కొద్ది రోజులుగా బర్డ్‌ఫ్లూ భయంతో చికెన్ ప్రియులు నోరు కట్టేసుకొని చికెన్‌కు దూరంగా ఉన్నారు. దీంతో ధరలు అమాంతంగా పడిపోయాయి. 220-240 మధ్య పలికిన ధరలు అమాంతంగా.. 100-120 రూపాయలకు పడిపోయాయి. ఈ క్రమంలో మేక మాంసం ధరలు సైతం అమాంతం పెరగడంతో మాంసం ప్రియులు ఇటు మటన్ కొనలేక, చికెన్ తినలేక సతమతమైయ్యారు.

కాగా పౌల్ట్రీ ఉత్పత్తిదారులు తమ విక్రయాలు పెంచుకునేందుకు పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. కోడి కూరను 70 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద ఉడికిస్తే.. ఎలాంటి రోగాలు దరిచేరవని.. మన దగ్గర చికెన్‌ను 100 డిగ్రీల వద్ద ఉడికిస్తారు కాబట్టి ఎలాంటి ప్రమాదం లేదని ప్రచారం చేపట్టారు. పలు చోట్ల చికెన్ మేళాలు సైతం ఏర్పాటు చేశారు. దీంతో చికెన్ ప్రియులు మళ్లీ తినడం ప్రారంభించారు. దీంతో డిమాండ్ పెరగడంతో ధరలు అమాంతంగా పెరిగాయి. ప్రస్తుతం కిలో చికెన్ ఏకంగా రూ.280 పలుకుతుండటం గమనార్హం. ఇటీవల వరకు సైతం 160-180 మాత్రమే ధర ఉండగా.. ఒక్కసారిగా వందరూపాయలు పెరగడంతో నోరెళ్లబెడుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- సెంటర్‌లలో పరికరాలు, వసతులు కల్పించాలి
- అధికారులకు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం

నవతెలంగాణ-కామారెడ్డి

యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్టు తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్‌లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.

జిల్లాలో 15 జొన్నల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళు ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

జైనుద్దీన్ మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు
- నివాళి అర్పించిన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు


జైనుద్దీన్ భౌతికకాయానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-వర్ని

సీపీఐ(ఎం) ఉమ్మడి వర్ని మండల ఏరియా కార్యదర్శి నన్నెసాబ్ తండ్రి జైనుద్దీన్ మరణించారు. గత కొన్ని రోజులుగా ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న ఆయన.. గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. శుక్రవారం వారి స్వగ్రామం గోవూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ కామ్రేడ్ జైనుద్దీన్ అప్పటి ఉమ్మడి వర్ని మండలంలో వ్యవసాయ కార్మిక సంఘంలో చురుకుగా పని చేసి.. కూలీల రేట్లు పెంపుదల కోసం, లెబర్‌ల హక్కుల కోసం పోరాటాం చేశారని గుర్తుచేశారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ భూములను పేదలకు పంపిణీలో సీపీఐ(ఎం) జెండా పట్టి భూ పంపిణీ కోసం పోరాటం చేశారని, ఇండ్ల స్థలాల పంపిణీకి విశేష కృషి చేసినట్టు గుర్తుచేశారు.

ఆయన స్థానంలో తన కుమారుడు నన్నెసాబ్ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం పోరాటం చేస్తుంటే ప్రోత్సహించారని, నన్నెసాబ్‌కు పోరాటంలో కుడి భుజంగా ఉండి నేటి రోజులలో స్వార్థ రాజకీయాలకు లొంగకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తన ఊపిరి చివరి వరకు పనిచేశారని న్నారు. కామ్రేడ్ జైనుద్దీన్‌కు జోహార్లు పలుకుతూ నివాళులు అరిపించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, సుజాత, సురేష్, విగ్నేష్, సీనియర్ నాయకులు గంగాధర్ అప్పు,ప్రజా నాట్యమండలి ఆనంద్, సిర్పలింగం తదితరులు నివాళి అర్పించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- రూ. 88 లక్షల వరకు లావాదేవీలు
- పదుల సంఖ్యలో బెట్టింగ్ యాప్‌లు
- నగదు బదిలీ కోసం 4 అకౌంట్ల నిర్వహణ
- నిజామాబాద్, ఆర్మూర్‌లో పలువురి అరెస్టు.. పరారీలో మరికొందరు
- వివరాలు వెల్లడించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంగా సాగుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. యువకులను టార్గెట్‌గా చేసుకొని బెట్టింగ్ యాప్‌లు నడుపుతున్న వారు మహారాష్ట్రకు చెందిన వారు కాగా, ఇక్కడి వారు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేయగా, తొమ్మిది మంది పరారీలో ఉన్నారని సీపీ సాయి చైతన్య తెలిపారు. సుమారు 88 లక్షల వరకు బెట్టింగ్‌లలో లావాదేవీలు జరిగినట్టు నిర్ధారిస్తూ వాటిని జప్తు చేసే విధంగా చర్యలు సైతం చేపడతామన్నారు. శుక్రవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భారతీరాణి కాలనీలో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎస్సైలు గంగాధర్, లక్ష్మయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు. తన ఇంటి వద్దే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్ (ఏ-1)తోపాటు షేక్ నదీం(ఏ-3), షేక్ జునైద్ (ఏ-4), షేక్ రెహన్ (ఏ-5) ను అదపులోకి తీసుకున్నారు. సాలూరాకు చెందిన షకీల్ (ఏ-2), నిజామాబాద్ ఆటోనగర్‌కు చెందిన షేక్ నజీబ్ (ఏ-6), మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన సచిన్(ఏ-7), ఆరెంజ్ ట్రావెల్స్‌లో పనిచేసే నిజామాబాద్‌కు చెందిన రమేశ్ (ఏ-8) పరారీలో ఉన్నారు. ఏ-1గా ఉన్న షేక్ ముజీబ్ అహ్మద్‌పై గతంలో గేమింగ్ చట్టం ప్రకారం కేసులున్నాయని తెలియజేశారు. ఏడుగురుని అరెస్టు చేసి, రూ.50 వేలను, 5 సెల్ ఫోన్లు, 2 డెబిట్ కార్డులు,4 బ్యాంకు ఖాతాలను జప్తు చేసినట్లు సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి, అతడికి సహకరిస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారి నుంచి పోలీసులు నగదు, సెల్ ఫోన్ లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆర్మూర్‌లో సైతం

హర్యానకు చెందిన విపుల్ మంగ్ మహారాష్ట్రకు చెందిన బబ్లూ ఠాకూర్, వినాయక్ ఠాకూర్ ఆర్మూర్ కు చెందిన గట్టడి వద్ద గౌతమ్, దయాళ్ సునీల్, జాజు రంజిత్, శ్రీకాంత్ కు యాప్ లను పంపించారు. ఆర్మూర్ కు చెందిన ఈ నలుగురు కొన్ని రోజుల నుండి క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ డబ్బులు సంపాదిస్తున్నారు. అలా క్రికెటు బెట్టింగ్ లో లాభం వచ్చిన డబ్బులను దయాళ్ సునీల్ అమాయక ప్రజలకు అధిక వడ్డీలకు ఇచ్చి వారి ద్విచక్రవాహ నాలను తాకట్టు పెట్టించుకుంటున్నాడు. ఆర్మూర్‌లో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ ఆడుతున్న గట్టడి వడ్డ గౌతమ్ (ఎ1), దయాల్ సునీల్ (ఎ2), జాజు రంజిత్(ఎ3)ని అరెస్టు చేశారు. గట్టడి శ్రీకాంత్ (ఎ4)తోపాటు హర్యానాకు చెందిన విపుల్ మంగ్(ఏ5), మహారాష్ట్రకు చెందిన బంటు పలాస్ (ఏ6), బబ్లూ ఠాకూర్ (ఏ7), వినాయక్(ఏ8) పరారీలో ఉన్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారిని పోలీసులు విచారించగా బెట్టింగ్ మూలాలు మహారాష్ట్రలో ఉన్నట్లు తేలింది. అక్కడి వారే స్థానికులను ఏజెంట్లుగా, సబ్ ఏజెంట్లుగా నియమించుకుని యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని, ఇప్పటి వరకు 1200 మంది యువత యూజర్ ఐడీలు, పాస్ వర్డ్‌లు పొందినట్లు తెలిసింది.

నాందేడ్ జిల్లా ధర్మాబాద్ కు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు మాస్టర్గా ఉండగా, అతనిపైన మరోవ్యక్తి సూపర్ మాస్టర్‌గా ఉన్నాడని, మాస్టర్ కింద బుకీగా (ఏజెంటుగా) ఉండాలని నిజామాబాద్ నగరానికి చెందిన పలువురికి యూజర్ ఐడీలు పాస్ వర్డ్‌లు ఇచ్చారు. మాస్టర్ నుంచి ఏజెంటుకు 7 శాతం కమీషన్ వస్తుంది.

ఈ కేసులో కృషి చేసిన ఏసిపి రాజా వెంకటరెడ్డి, నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, నాలుగవ టౌన్ ఎస్ఐ శ్రీకా టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య, ఆర్మూర్ సీఐ సత్యనారాయణ ఎబ్బందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.



ఈజీ మనీ కోసం పెడదారిలో పడొద్దు : సీపీ

ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీస్ శాఖ సీరియస్ గా ఉందని, యువత ఈజీ మనీ కోసం పెడదారులు పడొద్దని కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని నిజామాబాద్ సీపీ సాయిచైతన్య సూచించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌లు చెప్పారని, సోషల్ మీడియాలో వచ్చిన లింక్లను క్లిక్ చేసి బెట్టింగ్ ఆడొద్దని, బెట్టింగ్ ఊబిలోకి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. బెట్టింగ్‌కు సంబంధించి ఏమైనా సమా చారం తెలిస్తే 1930కి గానీ, డయల్ 100 కాల్ చేసి కాని ఇవ్వొచ్చు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ

ఒకరినొకరు గౌరవించుకోవాలి

శ్రీరామనవమి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

శాంతికమిటీ సమావేశంలో ఏసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

శ్రీరామనవమి ఉత్సవాలు అందరితో సమన్వయ పరుస్తూ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఏసీపీ రాజ వెంకటరెడ్డి సూచించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామనవమి పండగ రోజు జరిగే ఉత్సవ నిర్వాహకులు అందరితో పీస్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. శ్రీరాముని కళ్యాణం, ర్యాలీలు సందర్భంగా చేయవలసిన, చేయకూడని నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా నిర్ణీత సమయంలో కార్యక్రమాలను నిర్వహించుకుని ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల సూచనలను కూడా స్వీకరించినట్టు తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్, నిఘా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన



నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోనీ నర్సింగ్‌పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మండల ప్రత్యేక అధికారి గోవింద్, మండల అభివృధి అధికారి రాములునాయక్‌తో కలిసి పరిశీలించారు. దాని అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ప్రస్తుతం బేస్మెంట్ లెవెల్లో మరికొన్ని పిల్లర్ల దశలో ఉన్నాయని తెలిపారు. మంజూరైన మిగతా లబ్ధిదారులతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం ప్రారంభం



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్, ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, స్థానిక పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది ఎ పాల్గొన్నారు.

మట్కా ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

- రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, వెయ్యి జరిమానా

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ రఘుపతి శుక్రవారం తెలిపారు. మిర్చి కాంపౌండ్ ఏరియాలో మట్కా ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి పై కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేయడం జరిగిందన్నారు. స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి నూర్జహాన్ ముందు హాజరు పరచగా షేక్ జునేద్, కాశీపతి, ఇబ్రహీంకు ఒక్కొక్కరికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, 1000 రూ జరిమానా విధించారని ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలియజేశారు.

యజమానులకు రెండు రోజుల జైలు

- సమయం దాటి దుకాణాలు తెరిచి ఉంచినందుకు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ మూడవ తేదీన వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తెరిచి ఉంచి వ్యాపారం చేసిన దుకాణాల యజమానులకు రెండు రోజుల జైలు శిక్ష పడిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రఘుపతి శుక్రవారం తెలిపారు. నగరంలోని దుకాణాల యజమానులైన సయ్యద్ తాజముల గుల్జర్ పాన్ షాప్, నాదీముల్లా ఖాన్ ఓల్డ్ పారడైస్ హోటల్, అమీర్ ఖాన్, పాన్‌షాప్, రైల్వేస్టేషన్, షేక్ షాబోద్దీన్ ఎక్సెంట్ హోటల్, రైల్వేస్టేషన్‌లను స్పెషల్ రెండవ క్లాస్ జడ్జ్ నూర్జాన్ ఎదుట హాజరు పరిచారు. అందరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించారని తెలియజేశారు. ఎవరైనా నిర్మిత సమయం కంటే మించి షాప్‌లు తెరిచి వ్యాపారం చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సిఐ తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక జైలుకే :సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మైనర్లకు వాహనాలు ఇకమీదట ఇస్తే జైలుకు పంపిస్తామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి గురువారం ప్రకటన విడుదల చేశారు. ట్రాఫిక్ పోలీస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్యూటీ చేసిన సమయంలో ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడగా వారి యొక్క వాహనాలు అదుపులో తీసుకున్నట్టు తెలిపారు. గురువారం వారి కుటుంబ సభ్యులను పిలిచి, ట్రాఫిక్ ఏసిపి నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ సిఐ ప్రసాద్ సమక్షంలో మైనర్లు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సదరు ఐదుగురు వాహన యజమానులకు జరిమానాలు విధించామని పేర్కొన్నారు. ఇకముందు నుండి ఎవరైనా మైనర్లు వాహనం నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. రూ.25 వేల వరకు జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే వారి వాహనం అదుపులో తీసుకొని ఆర్టిఏవారికి లైసెన్సులను సస్పెండ్ గురించి పంపిస్తామని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ పోలీసులు బుధవారం చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపిన మండల కేంద్రానికి చెందిన అనికేష్ వెంకటేష్, నల్లూర్ గ్రామానికి చెందిన వయ్యా నిఖిల్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం ఆర్మూర్ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా మెజిస్ట్రేట్ ఇద్దరియితీ ఒక రోజు జైలు శిక్ష విధించనట్లు ఎస్ఐ రజినీకాంత్ తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ముప్కాల్

రాజీవ్ యువ వికాసం గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 వరకు పొడగించిందని మండల అభివృద్ధి అధికారి నరేష్ ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారందరికీ 60శాతం నుంచి 80శాతం వరకు సబ్సిడి చేకూరుతుందని పేర్కొన్నారు. కావున ఈ విషయాన్ని మండల ప్రజలు, నిరుద్యోగ యువత గ్రహించాలని సూచించారు.

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీతో ఫోన్-ఇన్ కార్యక్రమం..

అదేవిధంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ బట్టు మల్లయ్యతో ఫోన్-ఇన్ కార్యక్రమం ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఎంపీడీవో అన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు ఇదొక మంచి సువర్ణ అవకాశం అని తెలిపారు. కావున బీసీ యువతి,యువకులు ఫోన్-ఇన్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు..

దాతకు సన్మానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్యాంకు భవన నిర్మాణానికి తన వంతు 1,11,000 రూపాయలు చేయూత అందించిన శుభ ఆవాని డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిలం వీరారెడ్డిని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. పుట్టి పెరిగిన ఈ ప్రాంతానికి తనవంతు సహాయ సహకారాలు అందించడం తృప్తిని ఇచ్చిందన్నారు. జీవితంలో మనం ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న తమ పుట్టిన గడ్డని ఎప్పటికీ మర్చిపోకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలను అందించి మాతృభూమి రుణం తీర్చుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు వెంకట్రామ్ నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేష్, జై భారత్ యూత్ అధ్యక్షులు నాయుడు సాయిరాం భూపతిరెడ్డి, సుంకరి సాయిలు, వేముల ప్రవీణ్, సురేష్ వడ్ల సాయిలు, కారోబార్, వాణి, గ్రామ అభివృద్ధి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల సందర్శన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ పాఠశాల విద్యార్థులు ట్వినింగ్ ప్రోగ్రాం పిఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా ధర్మారం గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్, జూనియర్ కాలేజ్‌ని శుక్రవారం సందర్శించారు. పాఠశాల నుంచి 100 మంది విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రేయర్ నుండి సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ మొదలగు పాఠశాలల్లో ఉన్న అనేక రకాల కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని వివరాలను తెలియజేయశారు. అనంతరం రాంపూర్ గ్రామంలో విశ్వ ఆగ్రోటెక్ కంపోస్టింగ్ విధానాన్ని, పశువుల దాన తయారు చేసే విధానాన్ని విద్యార్థులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల నుండి శైలేష్, గంగా కిషన్, గోపి, రాములు, స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకం కావాలి

- ప్రజలకు కాంగ్రెస్ నాయకుల పిలుపు

నవతెలంగాణ-విలేకరులబృందం

ముప్కాల్ :జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంచిర్యాల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బుధవారం చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ముగిసింది. మండలంలోని ఆయా గ్రామాల్లో పాదయాత్ర కొనసాగుతూ మండల కేంద్రంలో మార్కెట్ యార్డు వద్ద ముగిసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డులో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రసంగించారు. దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని గ్రామ ప్రజలను కోరారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు..

భీంగల్ రూరల్ :మండల అధ్యక్షులు బొదిరే స్వామి అధ్యక్షతన మూడవ రోజు ముచ్కూర్, బెజ్జోరా, సిద్ధపల్లి, లింగాపూర్ గ్రామాల్లో జైబాపు.. జైభీం, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, డిసిసి డెలికేట్ కుంట రమేష్,బీసీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, నియోజకవర్గ అధ్యక్షులు చరణ్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు బద్దం అవినాష్, మహిళా అధ్యక్షురాలు దేశాయి కల్పన, యూత్ కాంగ్రెస్ నాయకులు వాక మహేష్, సుంకరి సురేష్, శ్రీను,ప్రసాద్,భాస్కర్, రవి, రాజేష్ జేమ్స్‌పల్ల పల్లె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :మండలంలోని ఉప్లూర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్‌పై, స్వాతంత్ర ఉద్యమ రథసారథి మహాత్మా గాంధీపై నీచంగా వ్యాఖ్యలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శులకు దేవేందర్,మాజీ సర్పంచ్ బద్దం రమేష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మోపాల్ :మండలంలోని బాడ్సి, సింగంపల్లి గ్రామాల్లో టీపీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డితో కలిసి జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కుతున్నారని, పౌరుల హక్కులను కాలరాస్తున్నారని, రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశమంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. దేశాన్ని అవిచ్ఛిన్నం చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం చేస్తున్న దోపిడీని ఎండగడుతూ నిరంతరం ప్రజల కొరకు పోరాడుతుందని అన్నారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని, కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



ముప్కాల్ మండలంలో..

ఆర్మూర్ :మండలంలోని ఖానాపూర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా నాయకులు మునిపల్లి సాయి రెడ్డి, మారా చంద్రమోహన్ పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలపై దృష్టి సారించిందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ భూనీ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమంగురించి వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: ఖానాపూర్‌లో..

హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలు

- వివరాలు వెల్లడించిన సౌత్ రూరల్ సర్కిల్ సిఐ సురేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యాయత్నం కేసులో ఇద్దరికీ జైలు శిక్ష పడిందని నార్త్ రూరల్ సీఐ సురేష్ తెలిపారు. శుక్రవారం ఆరవ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆరో టౌన్ పరిధిలోని అక్బర్ కాలనీ (కెనాల్ కట్ట) లో సయ్యద్ పాష కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. ఇద్దరు కూతుర్లు కూడా అతని ఇంటి పక్కనే అక్బర్ కాలనీలో నివసిస్తూ ఉంటారు. సయ్యద్ పాష కుమార్తె బిడ్డ (మనవరాలు) ఉస్మాతో వాళ్ళ ఇంటి పక్కన నివసిస్తున్న సోయల్ ఖాన్ కొన్ని రోజులుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఈనెల 2న సోహెల్ వాళ్ళ ఇంటికి సయ్యద్ పాష, ఆయన భార్య రజియా వెళ్లి అడిగారు. సోహెల్ తల్లి రెహనా బేగం, చెల్లెలు సుహానా బేగం కలిసి సయ్యద్ పాష, ఆయన భార్య రజియను కొట్టారు. తిరిగి సాయంత్రం ఐదున్నర గంటలకు మధ్యాహ్నం జరిగిన గొడవను మనసులో పెట్టుకొని ఆరిఫ్ ఖాన్, ఆయన భార్య రెహనా బేగం, కూతురు సుహానా బేగం, కొడుకు సోహెల్ ఖాన్, బామ్మర్ది షేక్ పర్వేజ్‌కలిసి సయ్యద్ పాషా ఇంటి మీద దాడి చేశాడు. సయ్యద్ పాష అల్లుడు షేక్ గౌస్‌ని ఆరిఫ్ ఖాన్ తనతో తీసుకొచ్చిన కత్తితో పొడిచాడు. సోహెల్, పర్వేజ్, రెహనా బేగం, సుహానా బేగం కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో షేక్ గౌస్ తో పాటు పరానా బేగం ,సయ్యద్ ఫయాజ్ లకు కూడా గాయాలయ్యాయి. సయ్యద్ పాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి శుక్రవారం నిందితులు ఆరిఫ్ ఖాన్, సోయల్ ఖాన్, షేక్ పర్వేజ్ లను అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో ఆరవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో ఒకరి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో పాంగ్రాలో ఒంటరి మహిళ ను చంపి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటనలో ఒకరి అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శుక్రవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాంగ్రాలో ఉంటున్న చారుగొండ చంద్రకళ ఫోన్ గతనెల 24నుండి స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో ఆమె కూతురు కొత్త మౌనిక గతనెల 28న వచ్చి చూడగా గొంతుపై నరికి చంపి ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి వస్తువులను దొంగిలించినారని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు టౌన్ సీ ఐ శ్రీనివాస్ రాజు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది బోర్గాం గ్రామ శివార్లలో శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగా నేరస్తుడు హీరో హెూండా మోటార్ సైకిల్ పైన వస్తూ పోలీసులను చూసి పరిపోవటానికి ప్రయత్నించాడు. పోలీసులు పట్టుకొని ప్రశ్నించగా చేసిన నేరం ఒప్పుకొన్నాడు. పాంగ్రా గ్రామ శివార్లలో ఇంట్లో మృతురాలు ఒంటరిగా వున్న విషయం గమనించి ఆమెతో కల్లు తాగుతూ పరిచయం పెంచుకొని ఆమె మీద ఉన్న బంగారు వెండి ఆభరణాలు దొంగిలించుకోవాలని ప్లాన్ చేశాడు. గతనెల 23న మృతు రాలి ఇంటికి వెళ్ళి కలిసి కల్లు తాగించి అదే రోజు అర్ధ రాత్రి ఆమెను లేపి ఆమె బంగారు చెవి కమ్మలు, మాటీలు, వెండి పటాగొలుసులు, ఆమె సెల్ ఫోన్‌ను తీసుకొని తాను తెచ్చుకొన్న కత్తి తో ఆమె గొంతుకోసం చంపి వెళ్ళి పోయాడు. వెళ్తూ వెళ్తూ పాంగ్ర గ్రామం లో ఒక ఇంటి ముందు పార్క్ చేసి వున్న హీరో హెూండా స్పెండర్ మోటార్ సైకిల్‌ను దొంగిలించు పారిపోయాడు. ఈ మోటార్ సైకిల్ దొంగతనానికి సంబంధించి పోలీస్ స్టేషన్‌లో గతనెల 29న కేసు నమోదైంది. కేసు చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నిజామాబాద్ ఏసీబీ రాజ వెంకటరెడ్డి, నగర సీఐ శ్రీనివాసరాజ్, నాలుగవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు తదితర సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

సావెల్ గ్రామస్తునికి డాక్టరేట్ పట్టా

- అభినందించిన గ్రామస్తులు, బంధుమిత్రులు

నవతెలంగాణ-మెండోర



మండలంలోని సావెల్ గ్రామానికి చెందిన దేవర రాజ్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా హైదారాబాద్ నగరంలో ఉంటున్నారు. ప్రస్తుతం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సి నగర్‌లో మదర్ తెరిసా కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

తన పరిశోధన గ్రంథంలో ఔషధ తయారీ రంగంలో క్రియశీల పాత్ర పోషిస్తున్నందుకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ అధికారులు రాజ్ కుమార్‌కు డాక్టరేట్ పట్టా ఇచ్చారు.ఎండీ హబీబ్ ఉద్దీన్ పర్యవేక్షణలో డెవలప్మెంట్ చారెక్టరైగేషన్ ఎన్విరాన్మెంట్ అఫ్ డిసొల్యూషన్ అవైలబుల్టి పూర్లీ సోలిబిల్ డ్రగ్ అనే అంశంపై పరిశోధన పూర్తిచేశారు. ఈ పరిశోధక గ్రంథానికి జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ రీసెర్చ్ డెవలప్మెంట్ అధికారులు దేవర రాజ్ కుమార్‌కు మార్చి 19న పిఎచ్ డి పట్టాను అందించారు. డాక్టరేట్ పట్టా ను సాధించిన రాజ్ కుమార్‌ను మదర్ తెరిసా కాలేజ్ యజమాన్యం, ప్రిన్సిపాల్ అరవింద్ రెడ్డి అధ్యాపకులు, స్వగ్రామం అయిన సావెల్ గ్రామస్తులు, బంధు మిత్రులు అభినందించారు.

బాలికల సాధికారత, మహిళా చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో "బాలికలు సాధికారత-మహిళా చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మహిళా న్యాయవాది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌సంగీతా ఖాందేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు, విద్యార్థినిలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆకతాయిల వేధింపులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం షీటీంను ప్రవేశపెట్టిందని అన్నారు. గృహ హింస, మహిళా చట్టాలపూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోధ్యాయురాలు వనజ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు సత్య కుమారి, కాంచన, పద్మ భాగ్య, ప్రవీణ, కవిత, గంగామణి, హైస్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మెండోరాలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని పిపిసి రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో జాగిర్యాల్, బాబా నగర్, గ్రామాల్లో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను భీంగల్ మండల సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, సీఈఓ రవీందర్, డైరెక్టర్ నూకల లింబాద్రి కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా భీంగల్ మండల సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంల్లో ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించి లబ్ది పొందాలని కోరారు. వరికి ప్రభుత్వ మద్దతు ధర ఏ-గ్రేడ్ రకానికి 2320, బి-గ్రేడ్ 2300 ఉందని అన్నారు. ప్రభుత్వం నుండి సన్నరకాలకు 500 రూపాయల బోనస్ అదనంగా పొందవచ్చని వివరించారు. ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, బ్యాంకు బుక్, పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా ఆన్లైన్ చేసుకొన్న వారం పని దినాల్లో రైతు ఖాతాలలో డబ్బులు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో రైతులు, బీడీసీ సభ్యులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మండలంలోని మెండోరా గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ప్రారంభించారు. వరి ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొంటుందని, రైతుల తొందరపడి మోసపూరిత మాటలకు, దళారులకు లొంగకూడదని సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న ఐకెపి మహిళా లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ శివ కృష్ణ, ఏపీఎం రవీందర్, సీసీలు శ్రీనివాస్, నరేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వీడీసీ సభ్యులు, రైతులు, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినయ్‌కుమార్‌రెడ్డికి సన్మానం



వినయ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న దేవాంగసంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ దేవాంగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నట్టు తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ఆర్థిక అసమానతలను తొలగించి దేశ సంపదను అందరికీ పంచాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఆరవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పొద్దుటూరి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చాలా ప్రసాద్, దేవాంగసంఘం కులపెద్దలు పాల్గొన్నారు.

ఎండ్రియాల్‌లో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. పేదలను అన్ని విధాలుగా ఆదుకుని చేరదీసేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఎండ్రియాల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని శివాజీ, బండారు సంజీవ్, సంతాజి గారి సుధాకర్‌రావు, తహసీల్దార్ రహీముద్దీన్, మేకల రాజు, మెట్టు రామచంద్రం, గ్రామ అధ్యక్షులు గైని సంజీవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

మేజర్‌వాడిలో స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మేజర్‌వాడి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానో పాధ్యాయురాలిగా సిహెచ్.దుర్గభవానీ, ఉపాధ్యాయులుగా అంజలి, నితీష్, మానస, విశాల్, సన్నీ, పీఈటీలుగా పరమేశ్వర్, కార్తీక్ వ్యవ హరించారు. వారి వెంట ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులుగా శ్రీనివాస్, మౌనిక, శ్రీలత ఉన్నారు.


స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



రాజ్యాంగాన్ని కాలరాస్తోన్న కేంద్రం

- రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
- కలిసికట్టుగా పోరాడుదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పాదయాత్ర

నవతెలంగాణ-విలేకరుల బృందం

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. కలిసికట్టుగా పోరాడి రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో పాదయాత్రలు చేపట్టారు.

దోమకొండ : మండలంలోని లింగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలోని నేటి విపత్కర పరిస్థితిలను, గత 15 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను, కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు ఆ వ్యవస్థలను నాశనం చేస్తూ, తమ ఆధీనంలో తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాల రాస్తున్నారని ఆవేదన చెందారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించాల్సిన పాలకులు, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ, నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిసుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగుపల్లి, గ్రామ అధ్యక్షుడు పోగుల నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పోగుల సాయిలు, గోపాల్‌రెడ్డి, నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


దోమకొండ : పాదయాత్రలో పాల్గొన్న నాయకులు


మద్నూర్‌లో..

మద్నూర్ : రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. కలిసికట్టుగా పోరాడుదామని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ధరస్ సాయిలు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని తడిహిప్పర్గ గోజేగావ్ గ్రామాల్లో పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ధరాస్ సాయిలు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు కలిసికట్టుగా పోరాడుదామన్నారు. కార్యక్రమాల్లో మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హనుమంతు యాదవ్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞా కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజీ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ గురుజీ, కొండ గంగాధర్, బండి గోపి, కర్ల సాయిలు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జైభీమ్, జైబాపు, జైసంవిదాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని పోచారం, జైతాపూర్, ఎంఎస్సీఫారం, బాపునగర్, ధర్మారం గ్రామాలలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ ఫలాల గురించి వివరించారు. ప్రధాన వీధులలో పాదయాత్ర నిర్వహించారు. జాతీయ నాయకుల, మహానుభావుల చిత్రపటాలను జాతీయ జెండాలను చేత పట్టుకొని నాయకులు గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి యాదగిరి మాట్లాడారు. జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాస్, పాల్ద భాస్కర్‌రెడ్డి, నీరడి రవికుమార్, నరసయ్య, సరిదాస్, విజయ్ కుమార్, అమానుల షరీఫ్, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొంద్ర సంజయ్, గాంధారి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు మేరకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం సంఘజీవాడి గ్రామంలో ప్రారంభించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచాలని చూస్తోందని, మోడీ ప్రభుత్వం కులమతాలను రెచ్చగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు. పల్లె ప్రజలను చైతన్యవంతులు చేయాలని సంకల్పంతో రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఈ కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, కోఆర్డినేషన్ సభ్యులు బండారి సంజు, పైడి రాజేశ్వర్‌రెడ్డి, సంతాజిగారి సుధాకర్‌రావు, లక్ష్మణచారి, మేకల రాజు, అఖిల్‌రావు, డి.సంతోష్, చిన్నసాయిలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని కళ్యాపూర్, కిసాన్‌తండా, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో నిర్వహించిన కాంగ్రెస్ జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి సుమన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, స్థానిక నాయకులు సాయి రెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, జావీద్ ఉద్దీన్, ఎమ్మెల్ రాజు, నేరడి సాయిలు, వడ్డెక్క మోహన్, సాయినాథ్, గైని కిరణ్, కార్తీక్, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎడపల్లిలో..


తాడ్వాయిలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

అధిక ధరలకు ఎరువులు అమ్మొద్దు

- జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్


ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నిజాంసాగర్

ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు ఎరువులు అమ్మకూడదని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను, నర్వ గ్రామాలలోని ఎరువుల దుకాణాలను, దుకాణంలో ఉన్నటువంటి స్టాక్ నిల్వలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక ధరలకు ఎవరు కూడా ఎరువులను విక్రయించొద్దని ఆయన దుకాణ దారులకు సూచించారు. కార్యక్రమంలో మహ్మద్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నవ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

- ఎంఈవో దేవిసింగ్


నమూనాను విడుదల చేస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని రిచ్ మైండ్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు అయోధ్య రామ మందిర్ నిర్మాణం ఎలా ఉందో అలానే అచ్చు దిద్దినట్లు రూపొందించడం అభినందనీయమని మండల విద్యాధికారి దేవి సింగ్ కొనియాడారు. శుక్రవారం విద్యార్థులు రూపొందించిన అయోధ్య రామ మందిర్ నిర్మాణ నమూనాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యం అయోధ్య రామ మందిర్ నిర్మాణం ప్రాజెక్టు వర్క్ పూర్తిచేయాలని 7వ తరగతి విద్యార్థులకు సూచించడంతో ఆ విద్యార్థులు అత్యంత నైపుణ్యత కనబరచి రెండు రోజులలోనే అయోధ్య రామ మందిర్ నిర్మాణం ఎలా ఉందో అలానే అచ్చుదిద్దినట్లు రూపొందించడం మండల పాఠశాలలకు ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులు రూపొందించిన రామ మందిర్ నిర్మాణం నమూనాను విద్యార్థుల తల్లిదండ్రులు మండల ఇతరాత్రా నాయకులు తిలకించి విద్యార్థుల ప్రతిభను ఎంకరేజ్ చేసి వారిని అభినందించాలని ఆయన కోరారు. రామ మందిర్ నిర్మాణం నమూనాలో అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కవితా కిషన్, ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు రామచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా చేపట్టాలి

- మండల ప్రత్యేక అధికారి సురేందర్


సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-లింగంపేట్

ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సురేందర్ కార్యదర్శులను సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఉపాధి సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగంపేట్ మండలంలో ఎల్లారం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంచుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ లబ్దిదారుల వద్దకు వెళ్లి నిర్మాణం ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్‌కు గడువు పెంచడంతో సంబంధిత కార్యదర్శులు గ్రామాల్లో ఓపెన్ ప్లాట్స్ ఉన్నవారి చేత ఎల్ఆర్ఎస్‌ను చెల్లించే విధంగా చూడాలన్నారు. గ్రామాల్లో ఇంటి టాక్సులు 100 శాతం పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. వేసవికాలం తీవ్రం కావడంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మల్లారి, ఏపిఓ దేవేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శులున్నారు.

ప్రముఖ వ్యాపారవేత్తకు నివాళి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవెత్త పప్పు సెట్ ఇటీవల ఉగాది రోజు మృతిచెందడంతో ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే శుక్రవారం మృతుని నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రముఖ వ్యాపారవేత్త పప్పు సెట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మద్నూర్ బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు బస్సీ పటేల్, మాజీ సొసైటీ చైర్మన్ పాకాల్ విజయ్, అన్నారం వెంకట్ రాంరెడ్డి, బస్వారాజ్ పటేల్, హన్మాండ్లు, వినోద్‌సేట్, యువ నాయకులు అవార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

6న 25వ రజతోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 6 నుంచి శ్రీ శబరిమాత 25వ రజతోత్సవ వార్షిక మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం మహాభిషేకం, శ్రీరామ మహా యజ్ఞం, రుద్ర సహిత నవ చండీయాగం, శ్రీమద్ భగవద్గీత పారాయణం, దీపోత్సవం, మాతాజీ పాదుక పూజోత్సవం, మాతాజీ దివ్య మహాసమాధికి లక్ష పుష్పార్చన రథోత్సవ మహాత్ముల దివ్య సందేశాలు, భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

6న శ్రీరామనవమి ఉత్సవాలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 6 నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఎర్ర పహాడ్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఏనుగు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గైని రాజలింగం శుక్రవారం తెలిపారు. పురోహితుల పర్యవేక్షణలో ఉదయం 11.05 గంటలకు సీతారాముల కళ్యాణం అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. 7వ తేదీన సోమవారం శివపార్వతుల ఊరేగింపు రథయాత్ర జరుగుతుందని, బానాపూర్ కళాబృందం భక్త పుండరీక యక్షగానం నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న శివపార్వతుల చక్రస్నానం ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల కోసం వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ముగిసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల శిక్షణ

నవతెలంగాణ-కామారెడ్డి

ఈనెల 3, 4 తేదీలలో రెండు రోజులు పీఎం శ్రీ చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో కామారెడ్డి జిల్లాలో నూతనంగా ఎంపికైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు కోర్సు డైరెక్టర్ కే సాయిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, హైదరాబాద్ వారి సూచనల మేరకు ప్రధానోపాధ్యాయులకు పాఠశాల నాయకత్వ లక్షణాలు, బోధన అభ్యసన నవకల్పనలు, లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం నిర్వహణలో మార్గదర్శకాలు, పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా మార్చడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర వంటి అంశాలతో శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందని, పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని పాఠశాల పటిష్టతకు ఉపాధ్యాయులతో కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, శిక్షణకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు మంచి అనుభవం ఉన్న వారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా శ్రీనాథ్, వెంకటరమణ, వెంకటేశం, లోకేశ్వర్, విజయ్‌కుమార్ వ్యవహరించి శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.


శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- డిఎల్‌పిఓ శ్రీనివాస్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి, డిఎల్పిఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం భిక్కనూర్ పట్టణ కేంద్రంతో పాటు పెద్దమల్లారెడ్డి గ్రామంలో శానిటేషన్, కంపోస్ట్‌షెడ్, పారిశుధ్య పనులు, నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు మహేష్‌గౌడ్, లక్ష్మి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

ఉపాధిహామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలి

- ఎంపీడీవో జుక్కల్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఉపాధి హామీ కూలీలకు 100 రోజులు పనులు కల్పించాలని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దఎడ్గి గ్రామంలోని ఉపాధి హామీ పనులను ఎంపీడీవో క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. పనులు కొలతల ప్రకారం చేయాలని లేకుంటే కూలీ డబ్బులు తక్కువగా వస్తాయని అందుకే కొలతలు ఇచ్చిన ప్రకారం పని చేస్తే మీకు రావాల్సిన డబ్బులు తప్పకుండా వస్తాయని అన్నారు. ఇంతకుముందు పనిచేసిన కూలీ డబ్బులు వచ్చాయా లేదా అని కూలీలకు అడిగి తెలుసుకున్నారు. ప్రతికూలి ఉదయం పూట తొందరగా పనులకు హాజరుకావాలని ఎండలు పెరగడం వలన మధ్యాహ్నం సమయంలో పనులు చేయవద్దని కూలీలకు సూచించారు. పని ప్రదేశంలో తప్పకుండా నీటి వసతి కల్పించాలని ఆయన ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఆదేశించారు. అలాగే ఆరోగ్య సమస్యలు తలెత్తనప్పుడు ప్రథమ చికిత్స కోసం మందులను పనిప్రదేశంలో ఉంచాలని ఎఫ్ఏకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీపి సెక్రెటరీ రమేష్ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ అస్పత్‌వార్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- డిఆర్‌డిఓ పిడి సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

గురుకుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిఆర్‌డిఓ పిడి సురేందర్ సూచించారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ షెడ్‌లోకి వెళ్లి కూరగాయలు తదితర వాటిని పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను విద్యార్థులకు పెట్టవద్దని సూచించారు. నిత్యం కూరగాయలు శుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించి విద్యాప్రగతిని పెంచేవిధంగా ప్రతి విద్యార్థిపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, ఎంపీఓ మలహరి, ప్రిన్సిపాల్ వెంకట రాములు, వాసంతి, కార్యదర్శి శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

దళారీ వ్యవస్థ తగ్గేలా చూడాలి



● కామారెడ్డి ఎమ్మెల్యేకు పసుపు అందజేత

నవతెలంగాణ-బిక్రాన్ పల్లి

భవిష్యత్తులో దళారీ వ్యవస్థ తగ్గేలా చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రమణారెడ్డిని కోరినట్లు జయం కేపిఎం పసుపు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ తిరుపతిరెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని జెఎంకెపిఎం పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘం తరఫున కలిసి పరిశ్రమలో తయారుచేసిన నేచురల్ పసుపు పౌడర్ ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డికి రైతు ఉత్పత్తి దారుల సంఘాల బలోపేతం చేసే దిశగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి దళారీ వ్యవస్థ తగ్గేలా చేయాలని, ఇందూరు పసుపు అనే బ్రాండ్ ను ప్రమోట్ చేయాలని డైరెక్టర్ పాటుకూరి తిరుపతిరెడ్డి, విద్యామారి గంగాధర్ ఎమ్మెల్యే కి విన్నవించినట్టు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగిని గాయపరిచిన కేసులో జరిమానా

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో ఉండగా గాయపరిచిన కేసులో ఒకరికి ఐదు వేల రూపాయల జరిమాన విధిస్తు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి దీప్తి వేముల శుక్రవారం తీర్పు వెల్లడించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..... 2019 సంవత్సరము మే నెలలో మెండోర మండలం పోచంపాడ్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి అయిన అసిస్టెంట్ లైన్ మన్ యండి.ఆరిఫ్ హుస్సేన్ ని అదే గ్రామానికి చెందిన రాహుల్ అనే వ్యక్తి దాడి చేసి గాయపరచడం జరిగింది. దానితో అతను స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కృష్ణ మూర్తి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖల్ చేయగా ఏపీపీ రామకృష్ణ సాక్షులను కోర్ట్ లో పెట్టి నేరం రుజువు చేయడముతో సదరు వ్యక్తికి ఐదు వేల రూపాయల జరిమాన విధిస్తు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి తీర్పు వెలువరించరని తెలిపారు. కోర్ట్ లో సాక్షులను ప్రవేశ పెట్టుటలో సహకరించిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నరేష్ ను ఈ సందర్భంగా ఏపీపి అభినందించారు.

సీపీని కలిసిన ఆర్టీసి రీజినల్ మేనేజర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యని నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నాని స్వాగతిస్తూ అభినందించారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

ఏప్రిల్ 5వ తేదీన నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభను విజయవంతం చేయాలని శుక్రవారం పట్టణ కేంద్రంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏం ముత్తన్న మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ జీవోల ప్రకారం కాదు కనీసం జిల్లా కలెక్టర్లు నిర్దేశించిన వేతనం కూడా గ్రామపంచాయతీ కార్మికులకు అందట్లేదని అన్నారు. జీపీ కార్మికులకు 26వేల వేతనాన్ని ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యుటీ, పదిలక్షల ఇన్సూరెన్స్ సాధారణ మరణానికి 5లక్షలు ఇవ్వాలని, జీవో 51ని రద్దు చేయాలని నెలల తరబడి వారి జీతాలు ఆపకుండా చూడాలని కోరారు. కార్మికులకు నెలనెల వేతనాలు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు రాజేశ్వర్ అరవింద్ మండల నాయకులు శ్రీనివాస్ నజీర్ నిమ్మల నిఖిల్ గగ్గుపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు .

బాధిత కుటుంబానికి మహిళా సంఘాల అండ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని చేంగల్ గ్రామంలో శ్రీ లక్ష్మీ గ్రామ మహిళా సమైక్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. జీవనజ్యోతి మహిళా సంఘంలోని సభ్యురాలైన తలారి శారద ఇటీవల మరణించారు. దళారి శారద భర్త ఇదివరకే అనారోగ్యంతో చనిపోవడంతో, వారిది నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ బాధ్యత మొత్తం శారద చూసుకునేది. కానీ పది రోజుల క్రితమే శారద అనారోగ్యం పాలై చనిపోవడంతో,వారి కూతురు రోషియా అనాధ అయింది. ఆరోజు పని చేస్తేనే గాని పూలగడవని జీవితం వారిదని తెలుసుకొని వాళ్ల కూతురు తలారి రోషియాకు ఆర్థిక సాయం కింద 5000 రూపాయలను ఐకెపి సిసి గడాల రఘుపతి(జాగిర్యాల్) అందజేశారు. నెలకు సరిపడే వంట సామాగ్రి, బియ్యము,పప్పులు, నూనె అందించారు. ఈ సహాయనికి సహకరించిన ఎహిళా సంఘాల సభ్యులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం ప్రతినిధులు, వివో అధ్యక్షురాలు సంగెం స్రవంతి , లక్ష్మి రూప, పల్లికొండ లక్ష్మి చేవ్వ సునీత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

● ఎంఇఓ బట్టు రాజేశ్వర్



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈవో, తదితరులు

వతెలంగాణ-బాల్కొండ

సమాజంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని బాల్కొండ మండల విద్యాధికారి రాజేశ్వర్ అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు అలీమ్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా అలీమ్ చేసిన సేవలను కొనియాడారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహిద్, పిఆర్టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర కుమార్, బాల్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయుడు ప్రశాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులది

● ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులదని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఐదు మండలాల రెవెన్యూ, ఇరిగేషన్, మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పైలెట్ ప్రాజెక్టు కింద వివిధ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల జాబితా, వాటి నిర్మాణానికి ఎంచుకున్న గ్రామాలు ఎంతవరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో తాగునీటికి కొరత లేకుండా చూడాలని, మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న ఇండ్లు మున్సిపల్ అనుమతితో నిర్మించాలని, లేనిపక్షంలో ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని అన్నారు. వెంచర్లు వేసిన ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వేయాలని మున్సిపల్‌లో ప్రభుత్వ భూములన్నీ గుర్తించి హద్దులు పెట్టాలని ఎక్కడైనా ప్రభుత్వ భూములు గానీ, ఇరిగేషన్ భూములు గాని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సూచించారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఉండే విధంగా మెలగాలని, నాణ్యమైన సేవలు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ
పకడ్బందీగా పర్యవేక్షించాలి

● అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
● ప్రతి నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి
● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్, సీ.ఎస్ శాంతికుమారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి మంత్రి.. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేశాయని, 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.

కాగా, రేషన్ దుకాణాలకు బియ్యం నిల్వలు సకాలంలో చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్ వద్ద ఆహార భద్రత కార్డులలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా సన్నబియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి సీఎం భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం ప్రాముఖ్యతను చాటేలా జిల్లాలలో కూడా వీలైతే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిరుపేదల ఇళ్లలో, కాలనీల్లో వారితో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలోని 578 రేషన్ దుకాణాలకు 5571.80 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరాకు గాను, 5,527.04 (99.2%) మెట్రిక్ టన్నుల సన్న బియ్యం జిల్లాలోని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపంపిణీ నిరుపేద లబ్ధిదారుని ఇంటిలో భోజనం చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజాపంపిణీ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్లు

హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

అసంఘటిత, నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్‌సి (ఉమ్మడి సేవా కేంద్రం) హెల్త్ కేర్ జిల్లా డిఎం శశికాంత్, క్యాంపు కోఆర్డినేటర్ చందులాల్ నాయక్ అన్నారు. మండలంలోని ఇస్సపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అసంఘటిత కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య స్క్రీనింగ్ టెస్టును లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని అన్నారు. సిఎస్‌సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ శాఖ ద్వారా జారీచేసిన లేబర్ కార్డు కలిగిన నిర్మాణరంగ కార్మికులు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులని, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంవత్సరానికి ఒకసారి ఈ ఆరోగ్య స్కీనింగ్ టెస్టు చేయించుకోవాలని, లేదంటే లేబర్ కార్డుపై ఉన్న బెనిఫిట్స్ వర్తించవని అన్నారు. వైద్యపరీక్షలకు వచ్చే సమయంలో లేబర్ కార్డుతోపాటు ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్పెంటర్లు, మేస్త్రీలు, ప్లంబర్స్, టైల్స్, వాల్ సీలింగ్స్, ఎలక్ట్రీషన్లు, పెయింటర్లు ఇటుక కార్మికులు తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ యాదవ్, నరేష్ లేబర్ కార్డు కలిగిన కార్మికులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయం

● రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాడవేడి నారాయణ

నవతెలంగాణ-ఆర్మూర్

అంకితభావంతో విధులు నిర్వర్తించటం అభినందనీయమని, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ ఆకుల గంగాధర్ సేవలు మరువలేనిది అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాడ వే డీ నారాయణ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల గంగాధర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం మున్నూరు కాపు కళ్యాణ మండపంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆకుల గంగాధర్ పేరుతో జింధం నరహరి రూపొందించిన సన్మాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య, మాజీ ఎంఈవో లు సాయన్న, మోహన్ రావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అయ్యప్ప లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకేషనల్ టీచర్‌గా 33 వసంతాలు ఉపాధ్యాయ వృత్తిలో ఆలూర్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్లో పనిచేసి ఎందరో విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సులు బోధించి పాఠశాలలో సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జాతి గర్వించే ఉత్తములుగా ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయు మాజి అసోసియేట్ అధ్యక్షులు మాదరి రాజన్న , ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ అశ్వాక్ హైమద్ ,పీఆర్టీయు అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్,పీఆర్టీయు మండల అధ్యక్షులు ఇట్టెం గోపాల్ కార్యదర్శి సంగెం అశోక్,పీఆర్టీయు అర్బన్ అధ్యక్షులు గద్దె గంగాధర్, కార్యదర్శి నర్సింహారెడ్డి ఆలూర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య పాల్గొన్నారు.



సన్మానంచేసి కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

శాంభవిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ - బాల్కొండ

మండల కేంద్రలోని శాంభవి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేకమైన వస్తువులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. యుకెజి విద్యార్థులు ఒకటోవ తరగతిలో ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామని చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్న తనం నుండే విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు, మెడల్స్ అందించి సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ బొట్ల విజయలక్ష్మి, కరస్పాండెంట్ బొట్ల రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



జిల్లా అభివృద్ధికి కేంద్ర నిధులు వచ్చేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ



ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్‌ను ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో నగర సుందరీకరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలను చర్చించినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధానకార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఇందూర్ జిల్లా అభివృద్ధికి కావాల్సిన సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారన్నారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గన్ని స్మార్ట్ సిటీ మాదిరిగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎంపీ అరవింద్ ధర్మపురి సహకారంతో ఇందూర్ అర్బన్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వచ్చేల కృషి చేస్తానని అని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొరెపల్లి సత్యనారాయణ,జ్యోతి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

వేల్పూర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వేల్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడదాం

● 8న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి
● సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను నిరసిస్తూ ఈనెల 8న దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. దేశంలో అన్ని వర్గాలు మోడీ ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తో ఉన్నారన్నారు. భారత కార్మిక వర్గం ఉద్యోగ భద్రతకోసం, కార్మిక చట్టాల కోసం, రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ, రుణమాఫీ కోసం, నిరుపేద రైతులు భూమికోసం పోరాడుతున్నారన్నారు. ఆదివాసీలు, అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్-జమీన్' రక్షణ కోసం పోరాడుతన్నారన్నారు. యువత ఉపాధి కోసం, విద్యార్థులు, శాస్త్రీయ విద్య కోసం మహిళలు సమానత్వం కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రజల్లో కుల, మతోన్మాదాలను రెచ్చగొట్టి, తన కాషాయ, కార్పొరేట్ విధానాలను అమలు చేస్తుందన్నారు. ఈనెల 8న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ప్రెస్ మీట్‌లో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు సీ.హెచ్ సాయన్న, పి.సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత


పంపిణీ చేసిన చెక్కులతో లబ్దిదారులు

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని అన్నారం రైతు వేదికలో కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి శుక్రవారం 18 మంది సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు బిజెపి మండల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఉమాలత, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఆర్ఐ రవికాంత్, పంచాయతీ కార్యదర్శి సాగర్‌గౌడ్, ఏఈఓ శ్రీనివాస్, బిజెపి నాయకులు సాయిరాం గౌడ్, రాజశేఖర్, ముత్యాల రాజు, పిప్పర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ స్వాములకు భిక్ష


భోజనం చేస్తున్న భిక్షలో పాల్గొన్న స్వాములు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలో స్నేహ సొసైటీ కరస్పాండెంట్ సిద్దయ్య, ఆయన సతీమణి జ్యోతి, కూతురు కిరణ్మయి ఆధ్వర్యంలో స్వాములకు ఘనంగా బిక్ష నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా తన స్వగ్రామమైన నీలా క్యాంపులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్నేహ సొసైటీకి సంబంధించిన ఉపాధ్యాయులతో పాటు చిన్నారులు పాల్గొనడం విశేషం. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ చిన్నారులను ఆదుకోవడమే కాకుండా, ప్రతి సంవత్సరం స్వాములకు బిక్ష ఇవ్వనున్నట్లు వివరించారు.

సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ఆదర్శం

- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్
రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశంలోనే ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు, మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్, బీర్కూర్ మండలంలోని రైతునగర్ గ్రామంలో పలు రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటివరకు పాలించిన ఏ ప్రభుత్వమూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో లేని పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారని తెలిపారు. గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. అంకోల్ క్యాంప్ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీకి అడగగానే సుమారు 40 డబుల్ బెడ్ రూములు, సిసి రోడ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి గ్రామస్తులకు అండగా నిలిచారని మాజీ సర్పంచ్ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, ఎంపీపీ పాల్య విఠల్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, లత, నాయకులు మాజిద్, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.


బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు మానుకో కేటీఆర్

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి
ముఖ్యమంత్రిని పట్టుకొని కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం హెచ్చరించారు. ముఖ్యమంత్రిని పట్టుకొని పాలేరు అనడం దొరహంకారానికి నిదర్శనమని అన్నారు. దొరల బుద్ధిని పోనిచ్చుకోవడంలేదని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని, అక్రమాలకు పాల్పడితేనే గత 15 నెలల క్రితం ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టిన, మీకు బుద్ధి రావడం లేదని, చేసిన తప్పులను సరిదిద్దుకొని, ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తూ, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ మాలాదారుల ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న మాలదారులు

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని గోకుల్‌తండాలో శుక్రవారం సేవాలాల్ మహారాజ్ దీక్షదారులు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. తండాకు చెందిన 11 మంది స్వామి వారి దీక్ష మాలను 11 రోజులు మాలధరించి ప్రతిరోజు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శుక్రవారం స్థానిక ఆలయంలో స్వామి వారి తోట్లే, బోగుబండార్‌తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహారాష్ట్రలోని బంజారాల కాశీ దేవాలయంగా పిలిచే పౌర దేవి ఆలయంలో నవమి రోజు దీక్ష విరమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్ నాయక్, లింబాద్రినాయక్, పీర్‌సింగ్, పరశురాం, వసంత్‌నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ముస్తాబు

నవతెలంగాణ-లింగంపేట్
శ్రీరామనవమి పండుగ ఆదివారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని రామాలయాలు ముస్తాబు చేస్తున్నారు. మండల కేంద్రంలోని రామాలయంలో శుక్రవారం ఉపాధి కూలీల చేత పనులు చేయించారు. ఆలయం చుట్టూ చెత్త చెదారం పేరుకుపోవడంతో వాటిని తొలగించారు. అలాగే ఆయా గ్రామాల్లో రామాలయాలతో పాటు హనుమాన్ ఆలయాలు ముస్తాబు చేస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

శివపార్వతుల కళ్యాణోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని వజ్జేపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులు సాయంకాలం ఒగ్గు కథ చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన అధికారులు

వివిధ పనుల తీరు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గాంధారి
మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సందర్శించి ఎల్ఆర్ఎస్ కాల్ సెంటర్ పనితీరును చూసి త్వరగా టార్గెట్ కంప్లీట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. రాజీవ్‌గాంధీ యువ వికాస్ పథకం కోసం అప్లికేషన్లు ఎప్పటికప్పుడు పరిశీలించి మండల కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో రాజేశ్వర్‌కు ఆదేశించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలని మిడ్ డే మీల్స్ నిర్వాహకులకు ఆదేశించారు. స్కూల్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూచించారు. ఆయా గ్రామాల్లో రేషన్ షాప్‌లో వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తూకాన్ని తనిఖీ చేసి సరిగా ఉన్నాయా లేదా అని రేషన్ షాప్ నిర్వాహకులను అడిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఆర్ఐ ప్రదీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో రేషన్ కార్డుల వెరిఫికేషన్‌ను

వార్డ్ ఆఫీసర్స్ పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి
పట్టణ ప్రాంతాల్లో రేషన్ కార్డుల వెరిఫికేషన్‌లను వార్డ్ ఆఫీసర్స్ పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ పరిశీలన చేయాలని తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను గ్రామీణ ప్రాంతంలో పంచాయతీ కార్యదర్శులు పరిశీలన చేయాలని, మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ సిబ్బంది పరిశీలన చేయాలని వివరించారు. ఆయా దరఖాస్తులను ఇంటింటికి తిరిగి పరిశీలన చేయాలని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే నిర్మాణ పనుల పరిశీలనను పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణాలను వార్డ్ ఆఫీసర్స్ పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌లు రాజేందర్ రెడ్డి, శ్రీహరి, మహేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

పేదల పెన్నిది సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
పేదల పెన్నిధి సీఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు చిప్ప మోహన్ అన్నారు. శుక్రవారం పెద్దకొడప్‌గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో నీరుడి అశోక్ రూ.21వేలు, రీమాబాయి రూ.32 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం రేవంత్‌రెడ్డి పేదల వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని పదిలక్షల రూపాయలు పెంచి బీద ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ముఖ్యమంత్రి సహాయనిధి సాయాన్ని బాధితులకు అందజేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, నాయకులు మల్లప్ప పటేల్, ఇస్మాయిల్ పటేల్, యూసఫ్ పటేల్, పాండు నాయక్, బార్ద్యానాయేక్, శేక్ చాంద్ పాషా, శంకర్, పర్వయ్య, మొగులయ్య, రియాజ్ పటేల్, సుధార్, కుమార్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏర్గట్లలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపన

- ఉదయం 3 నుండి మధ్యాహ్నం 3 వరకు హై టెన్షన్
- విగ్రహం కోసం బైఠాయించిన గ్రామస్తులు

నవతెలంగాణ-ఏర్గట్ల
ఏర్గట్ల మండలకేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నడుమ యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. శుక్రవారం తెల్లవారుజాము 3 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బస్టాండ్ ప్రాంతంలో హైటెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. ఏర్గట్ల మండల కేంద్రం మొత్తం పోలీస్ పహారాలో ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో


విగ్రహం వద్ద గుమిగూడిన ప్రజలు



సంవత్సరం నుండి యువజన సంఘాలు శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని, దాదాపు ఐదు సార్లు లిఖిత పూర్వకంగా పోలీస్‌శాఖ, ఆర్ అండ్ బి శాఖ వారికి వినతిపత్రం అందించగా వారి నుండి ఎటువంటి సమాచారం అందకపోవడంతో, వారి అనుమతి ఉన్నట్లు గా భావించి, ఈ నెల 4 న ఉదయం 3 గంటలకు విగ్రహాన్ని ప్రతిష్టించారని గ్రామస్థులు తెలిపారు. ఇదిలా ఉంటే విగ్రహం ప్రతిష్టించేందుకు ఎలాంటి అనుమతులు లేవని, విగ్రహం మధ్యలో ఉన్న ఇనుప చువ్వల్లో కాంక్రీట్ నింపవద్దని గ్రామస్తులను పోలీసులు వారించడంతో విగ్రహాన్ని నిలిపిన బస్టాండ్ ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్రిత వాతావరణం నెలకొంది. ఈ సమస్య చిలికి చిలికి గాలి వానలా కావడంతో భీంగల్, ఆర్మూర్ డివిజన్ కు చెందిన పోలీస్ లు ఏర్గట్లకు వచ్చి, సమస్యను పెద్దది అవకుండా గ్రామస్తులు, నాయకులతో మాట్లాడారు. ఆర్మూర్ ఏసీపీ ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శివాజీ విగ్రహం ఏర్పాటు గురించి ఇక మీదట గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకూడదని, పది రోజుల్లో పైఅధికారులతో మాట్లాడి అనుమతులు తెచ్చుకోవాలని, అప్పటిదాకా ఏర్గట్ల గ్రామ ప్రజలు సంయమనం పాటించాలని అనడంతో వివాదం సద్దుమణిగింది. ఈ విషయమై రాజకీయ నాయకులు, యువజన సంఘాలు, మహిళలు మాట్లాడుతూ.. ఇది మా ఊరికి సంబంధించిన సున్నితమైన అంశం అని త్వరలోనే దీన్ని పరిష్కరిస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి
మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్‌రావు, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంద్ర సంజయ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన వడ్ల రమేష్‌కు రూ.60 వేలు, వంగ అక్షిత్ రూ.48000, గంధం నటరాజ్ రూ.29 వేలు, మేకల యాదగిరికి రూ.15వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంద్ర సంజయ్, సీనియర్ నాయకులు గాంధారి హనుమంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఇప్పరవి, గాండ్ల గంగాధర్, రవీందర్, అమానుల్లా షరీఫ్, సరిదాస్, స్థానిక గ్రామస్తులు యువకులు తదితరులున్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

హిందీ బోధనలో మరింత రాణించాలి

- విద్యాశాఖ అధికారి రామస్వామి


శిక్షణలో పాల్గొన్న హిందీ ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తాడ్వాయి
హిందీ భాషా బోధనలో ఉపాధ్యాయులు మరింత రాణించాలని మండల విద్యాశాఖ అధికారి రామస్వామి అన్నారు. శుక్రవారం కృష్ణాజివాడి జిల్లా పరిషత్ పాఠశాలలో పదోన్నతి పొందిన హిందీ బోధన ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణలో పాల్గొని మాట్లాడారు. హిందీ శిక్షణ నైపుణ్యాలు విద్యార్థుల అభ్యున్నతికి అంతగా తోడ్పడతాయని విద్యార్థిని విద్యార్థులను మరింత రాణించేలా తీర్చిదిద్దాలని అన్నారు. భాషా నైపుణ్యాలు బోధనలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆర్‌పి, సిరిసిల్ల గఫూర్ శిక్ష అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని 12 మండలాలకు చెందిన 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



రథయాత్ర కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి
ఆదిలాబాద్ జిల్లాలో ఏప్రిల్ 14న ప్రారంభమయ్యే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించే ఈ రథయాత్రకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజు చేపట్టిన ఈ లక్ష కిలోమీటర్ల రథ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సి, ఎస్టి అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించి రాజ్యాధికారాన్ని స్థాపించడమే ధ్యేయంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ బోలేశ్వర్, జిల్లా నాయకులు రాజశేఖర్, రాజు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకూడదని, ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ వర్తించేలా రైతులు సహకరించాలన్నారు. రైతులకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయిబాబాగౌడ్, సిహెచ్.రాములు, సాయిబాబాగౌడ్, సాయిరెడ్డి, ఎంఎల్.రాజు, ఇందిరా, నిర్మల, సీసీ శివకుమార్, మహిళా సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రాజంపేట్
మండల కేంద్రంలో లబ్ధిదారులకు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు.